మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సమక్షంలో కేసీఆర్ చిత్రపటాన్ని పజిల్స్ రూపంలో ఒక్కటి చేస్తున్న చిన్నారి ఉపాసన

## చిన్నారి ఉపాసనకు మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి అభినందన

నేరేడుచర్ల, జనవరి 3 : మండలానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గుండా రామ్మూర్తి కూతురు అనూష, శివప్రసాద్ దంపతుల కూతురు ఉపాసన అతి చిన్న వయస్సులోనే స్వాతంత్ర సమరయోధుల పేర్లను, జంతువులు, పక్షుల పేర్లను గుర్తించి మల్టిపుల్ యాక్టివిటీలో, మల్టిపుల్ టాలెంటెడ్ అవార్డు, ఇండియా, అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డు, సూపర్ లాటెంటెడ్ కిడ్ అవార్డులను సొంతం చేసుకొని ప్రశంసలను అందుకుంటున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో శుక్రవారం మాజీ సీఎం కేసీఆర్ చిత్రపట విడి భాగాలను ఒక్కటి చేసి మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, మాజీ రెడ్కో చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి అభినందనలను పొందినది.

మాజీ మంత్రులు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డిని కలిసిన నాగారం మండల నాయకుడు

మోతె : మాజీ మంత్రులు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌ను కలిసిన యుగంధర్‌రెడ్డి

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు

మోతె, జనవరి 3 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకుడు నూకల యుగంధర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కేటీఆర్ సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

నాగారం : మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండగాని అంబయ్య, చిప్పలపల్లి సోమయ్య, వెంకన్న, యాదగిరి, శ్రీనివాస్ ఉన్నారు.

## బీసీ డిక్లరేషన్ విడుదల చేయాలి : బీఆర్ఎస్

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 3 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముం దు బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి గెలిచిన తర్వాత అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, వెంటనే బీసీ డిక్లరేషన్ విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుడు మాడుగుల పరశురాం అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ఫీజులు చెల్లించకపోవడంతో పాటు హాస్టళ్లలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, గురవయ్య ముదిరాజ్ తదితరులున్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పరశురాం

## 'గాంధీ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు'

గరిడేపల్లి, జనవరి 3 : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గాంధీ మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలోని శభార్ నగర్‌లో గోళ్ల వెంకటయ్య(గాంధీ) మృతదేహాన్ని శుక్రవారం వారు సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, సీనియర్ నాయకులు దేవరం సైదిరెడ్డి, రేవూరి వీర స్వామి, వీరయ్య, లింగయ్య, తదితరులున్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT
AT : L.B.NAGAR
O.S.No.714 OF 2015
BETWEEN:
G.SRIKANT REDDY ...Plaintiff
AND
NAMA PRAVEEN (Died) Rep. by Lr. & others ...Defendants
To
Defendant No.3
Smt. NAMA ARUNA, W/o Late N.PRAVEEN, R/o. H.No. 1-1-503/3/1, Sri Sri Nagar, Suryapet, Enubamla, Nalgonda District, Telangana-508 213.
The plaintiff filed the above suit for declaration, recovery of possession and consequential relief of declaring the document as null and void, in respect of the suit schedule property. That the suit summons sent to you in ordinary way are awaiting and hence the Hon'ble Court ordered simultaneously service of summons to you through paper publication and posted the suit on 24-01-2025 at 10.30 AM and you are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.
BY ORDER OF THE COURT
GURUVULA MADHUSUDAN, SHASHIDHAR, VASAVI, Advocates
H.No. 8-3-315/18, Maruthinagar, Srinagar Colony, Hyderabad-500 045,
Email: guruvulas@gmail.com,
Ph.Nos. 91 40 79629203, 9848095939.

### షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

పెన్‌పహాడ్, జనవరి 3 : మండలంలోని చీదెళ్ల గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు కీర్తి ఎలమంచయ్య వ్యవసాయక్షేత్రంలోని పూడి గుడిసెలో పత్తి, డ్రిప్ పైపులను ఉంచాడు. విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు వచ్చి 10 క్వింటాళ్ల పత్తి కాలి బూడిదైంది. సుమారు రూ.2లక్షల పైన నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఆఫీసర్ జానయ్య, ఫైర్ మెన్ శంకర్, సందీప్, శ్రీధర్, స్థానికులు మంటలను ఆర్పారు.

### టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గరిడేపల్లి, జనవరి 3 : టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, మండలాధ్యక్షుడు బి.నాగేశ్వర్‌రావు, జి.వెంకట్‌రెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, VANKDOTH SHANTHI, D/o. VANKDOTH KISHAN, R/o. H.No. 4-197, LAXMITHANDA (vi), Mandal & Dist: SURYAPET, T.S-508376. Hereby state that i have chnaged my name as LUNAVATH SHANTHI W/o. LUNAVATH HEMSINGH. For all purposes.
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 3 : ప్రజలకు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రమాదాల నివారణ జరుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఏసీ రాంబాబు, రవాణా శాఖ అధికారి సురేశ్‌రెడ్డి, ఎంబీఏ జయప్రకాశ్‌రెడ్డి, ఆదిత్య, అంజనేయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నందలాల్ పవార్

### జాన్‌పహాడ్ ఉర్సును విజయవంతం చేయాలి : కలెక్టర్

పాలకవీడు : ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలోని జేపీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉర్సు ఉత్సవాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏ శాఖల అధికారులు, ఏ విధులు నిర్వహిస్తారో సమగ్ర నివేదికను సాధ్యమైనంత త్వరగా తనకు అందించాలని ఆదేశించారు. అంతకు ముందు హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డితో కలిసి జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాల్లో సీఐ చరమందరాజు, తాసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, ఎస్ఐ లక్ష్మీనారాయణ, నాయకులు గోపాల్, మోతిలాల్ పాల్గొన్నారు.

### సమస్యలు తీర్చి ప్రజల మన్ననలు పొందాలి

సూర్యాపేట : సమస్యలతో వచ్చే ప్రజలకు సాయం చేసి ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏసీ రాంబాబుతో కలసి జీపీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన 47మందికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించి రెవెన్యూ శాఖలో పోస్టింగ్ ఆర్డర్లను ఇచ్చారు. పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిండెంట్ పద్మారావు, సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

### కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి : జడ్జి శ్యామ్‌శ్రీ

హుజూర్‌నగర్, జనవరి 3 : న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని రెండో అదనపు జిల్లా జడ్జి శ్యామ్‌శ్రీ న్యాయవాదులను కోరారు. శుక్రవారం ఆమె తన చాంబర్‌లో న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

మఠంపల్లి, జనవరి 3 : గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మఠంపల్లి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సి.విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 2025-26 విద్యా సం వత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీల్లో దరఖాస్తులను ఫిబ్రవరి-1 వరకు ఇవ్వాలని సూచించారు. 4వ తరగతి చదువుకున్న స్టడీ కండక్ట్, క్యాస్టు, ఇన్‌కం సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గరిడేపల్లి, జనవరి 3 : మండలంలోని మర్రికుంట గ్రామ శివారులో ఉన్న మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై శుక్రవారం రాత్రి ఇద్దరికి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాలు.. చిలుకూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన కొనకంచి దిలీప్, మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన నంద్యాల ఆనంద్‌రెడ్డి బైక్‌పై గడ్డిపల్లి నుంచి గరిడేపల్లి వైపునకు వస్తుండగా మర్రికుట వంతెన దాటగానే ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పి బైక్ విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టింది. ఈ ఘటనలో పక్కనే ఉన్న పొలంలోకి బైక్‌తో సహా ఇద్దరు బోల్తా పడ్డారు. దీంతో వారికి తీవ్ర గాయాలు కాగా దిలీప్ పరిస్థితి విషమంగా ఉండడంతో 108వాహనంలో సూర్యపేట ఏరియా దవాఖానకు తరలించారు. ఇదే ప్రదేశంలో గతంలో కారు బావిలో పడి ముగ్గురు మృతి చెందారు.

### పారా స్పోర్ట్స్‌లో గరిడేపల్లి క్రీడాకారుల ప్రతిభ

గరిడేపల్లి, జనవరి 3 : పారా స్పోర్ట్స్ సీఎం కప్‌లో గరిడేపల్లి క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ 31 నుంచి జనవరి రెండు వరకు వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పారా స్పోర్ట్స్ గేమ్స్‌లో గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన అమరారపు సైదులు, అప్పన్నపేటకు చెందిన గుర్రం నరేశ్‌రెడ్డి పారా వాలీబాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించగా, వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు.

### బస్ డిపో ఏర్పాటు కరపత్రం ఆవిష్కరణ

తిరుమలగిరి, జనవరి 3 : మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కడెం లింగయ్య, సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్, జనవరి 3 : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో గంజాయి అమ్మినా, సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. పట్టణ పరిధిలోని కొమరబండ శివారులో గురువారం మునగాల పోలీసులు వాహన తనిఖీల్లో గంజాయిని తరలిస్తున్న 8 మందిని పట్టుకోగా ఒకరు తప్పించుకున్నారు. శుక్రవారం పట్టణ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి నేరస్తుల వివరాలను వెల్లడించారు. ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన చిత్రకూట సమీపంలో కుంట ప్రాంతంలో గంజాయి సాగు చేసే వారి నుంచి సీతారాం ఫంగి అనే వ్యక్తి 2కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేసి పట్టణ పరిధిలోని కొమరబండ వద్ద కొచ్చర్ల కేరీ, ప్రేమ్‌కుమార్, మహేశ్, యశ్వంత్ శబరీనాథ్, మధు, సాయి, నితీశ్, రాకేశ్‌కు అందించాడు. వారు దాన్ని బైకులపై నర్సింహాపురం గ్రామ శివారులో గల మిడ్‌ల్యాండ్ హోటల్ వెనుక గల వెంచర్ వద్దకు తరలిస్తుండగా మునగాల పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో కొచ్చర్ల కేరీ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

విలేకుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

## మట్టి మాఫియాపై చర్యలేవి? : బీఆర్ఎస్

కోదాడ రూరల్, జనవరి 3 : ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలను జరిపిన వారిపై రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. తూతూ మంత్రంగా పంచనామా నిర్వహించి చేతులు దులుపుకున్నారని కూచిపూడి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్ నాయుడు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారులు వస్తుండగా మట్టిని తవ్వే వారు వాహనాలను వదలి పారిపోయారన్నారు. మట్టి తరలింపునకు పాల్పడిన యంత్రాలు, వాహనాలను పోలీసులకు అప్పగించగా రాత్రికి రాత్రి అవి మళ్లీ వారి చెంతకు చేరాయని విమర్శించారు. ఇంత జరుగుతున్నా మండల, డివిజన్ రెవెన్యూ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో శెట్టి చంద్రయ్య, రమేశ్, వెంకటేశ్వర్లు, గోపి, మోహన్, సాయి, భువనచంద్ర, నరేశ్, శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శెట్టి సురేశ్‌నాయుడు

### గాంధీనగర్ ఘర్షణ కేసులో ఏడుగురి రిమాండ్

సూర్యాపేట రూరల్, జనవరి 3 : పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్ గ్రామ సమీపంలోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద కిరాణా దుకాణం నడిపే విషయంలో జరిగిన ఘర్షణలో కేసు నమోదు కాగా శుక్రవారం ఏడుగిరిని రిమాండ్‌కు తరలించారు. వీరిలో బాలెంల శ్రీకాంత్, బాలెంల ఉమేశ్, బాలెంల ప్రశాంత్, బాలెంల నాగమ్మ, బాలెంల జానమ్మ, బాలెంల వీరమ్మ, బాలెంల వెంకన్న ఉన్నట్లు రూరల్ ఎస్ఐ బాలూనాయక్ తెలిపారు.

### కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలి : పాపయ్య

అర్వపల్లి, జనవరి 3 : మండల కేంద్రం లో కటురి రాము అనే వ్యక్తిని కారణం లేకుండా చితకబాదిన ఇద్దరు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదుర వీర పాపయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బాధితుడు తన ఇంటి ముందు నిల్చోగా ఇక్కడెందుకు నిలబడ్డావని పోలీసులు అడిగారని, మా ఇంటి దగ్గర నిలబడ్డానని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహానికి గురైన కానిస్టేబుళ్లు తీవ్రంగా కొట్టడం కలచివేసిందన్నారు. దళితుడికి న్యాయం చేసే విధంగా బహిరంగ క్షమాపణ చెప్పడంతో పాటు వైద్య ఖర్చులు భరిస్తూ పరువు నష్టం కింద రూ.10 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ నక్కల సురేందర్, నరసింహ, వెంకన్న, యాదగిరి, నాగరాజు, రాములు, రమణ, రాణి, సైదులు పాల్గొన్నారు.

### నర్సరీలో ఔషధ విత్తనాలు నాటాలి : డీపీఓ

అర్వపల్లి, జనవరి 3 : నర్సరీల్లో పూలు, పండ్లు, ఔషధ మొక్కల విత్తనాలను నాటాలని డీపీఓ నారాయణరెడ్డి అన్నారు. కొమటిపల్లి నర్సరీ, తిమ్మాపురం గ్రామపంచాయతీ రికార్డులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీఓ గోపి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, నవీన్, రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ పరుశరాములు, జీపీ సిబ్బంది ఉన్నారు.

### సివిల్ సప్లయ్ హమాలీల సమ్మె

తుంగతుర్తి, జనవరి 3 : సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలీ రేట్ల జీఓను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదామ్ ఎదుట హమాలీలు చేస్తున్న సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో గోదామ్ యూనియన్ అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య, మల్లెపాక వెంకన్న, తడకమళ్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా స్కీమ్‌తో పోలీస్ కుటుంబాలకు భరోసా : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, జనవరి 3 : పోలీస్ కుటుంబాలకు భద్రతా స్కీమ్ పథకం బాసటగా నిలుస్తున్నదని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. సూర్యాపేట ఆర్మూడ్ రిజర్వ్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్కీమ్ ద్వారా మంజూరైన నగదు చెక్కును అందించి మాట్లాడారు. సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఓ మంజు భార్గవి ఉన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

### జిల్లా పోలీస్ ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సిబ్బందికి, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి : డీఎంహెచ్ఓ

నాగారం, జనవరి 3 : వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, విధులను సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఆయన సందర్శించి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర సమయంలో మాత్రమే ఫోన్ ద్వారా సెలవు మంజూరు చేయబడుతుందని, మిగతా సమయాల్లో ముందుగా తన అనుమతి తీసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే తనను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. డాక్టర్ హర్షవర్ధన్, సీహెచ్ఓ మాలోతు బిచ్చానాయక్, హెచ్ఈ విమలమ్మ, పీహెచ్ఎన్ గొట్టె అరుణకుమారి, సూపర్‌వైజర్ వినోద, రామచంద్ర, పల్లె దవఖాన డాక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం

## మండల స్థాయి ఇంగ్లిష్ ఉపన్యాస పోటీలు

కోదాడ రూరల్, జనవరి 3 : పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి ఆంగ్ల భాష వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ సలీం షరీఫ్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయ, ఎస్‌కె షైనా, రామకృష్ణ, మీనాక్షి, కె.జ్యోతి, కన్నసాహెబ్, రాము పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

తిరుమలగిరి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లీశ్ ఉపన్యాస, టాలెంట్ టెస్టు మండల స్థాయి పోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల జడ్పీహెచ్ఎస్‌లో ఒలంపియాడ్ టెస్ట్, ఉపన్యాస పోటీలను ఎంఈఓ బాలూనాయక్ ప్రారంభించారు. గెలుపొందన వారికి సర్టిఫికెట్లు అందించారు. ఆంగ్ల ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ సైదులు, కోకన్వీనర్ వర్దెల్లి కృష్ణ ఉన్నారు.

గరిడేపల్లి : మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో వివిధ గ్రామాల విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి ఒలంపియాడ్ ఆంగ్ల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## ఆయిల్‌పామ్‌తో అధిక ఆదాయం : ప్రమిత

అర్వపల్లి, జనవరి 3 : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.ప్రమిత అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కొత్తగూడెం గ్రామంలో సామ లింగమ్మ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ మొక్కలను శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఆమె వెంట పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ పి.అశోక్, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, మహేంద్ర ఈపీసీ డ్రిప్ కంపెనీ జిల్లా ప్రతినిధి ఈ అఖిల్, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న ప్రాంతీయ ఉద్యానవనాధికారి ప్రమిత

### చిన్నారులకు అక్షరాభ్యాసం

నూతనకల్, జనవరి 3 : మండల పరిధిలోని మాచనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలస్వామి, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, ఎల్లమ్మ, గౌరి, ఆయాలు, చిన్నారుల తదితరులున్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : పరశురాములు

సూర్యాపేటటౌన్, జనవరి 3 : గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురాములు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో పరిటాల రవికుమార్, గిలకత్తుల రమేశ్‌గౌడ్, పులుసు వెంకన్నగౌడ్, కల్లూరి సత్తన్న, నారగోని అంజయ్య, జనగం రవీందర్, మారగోని రమేశ్, కొంపెల్లి శ్రీనివాస్, కాసుల సత్యనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పరశురాములు

# సావిత్రి బాయి పూలేకు నివాళి

- పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు : కలెక్టర్

సూర్యాపేట, జనవరి 3 : సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలైందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఏసీ రాంబాబుతో కలిసి శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల నివాళులర్పించి మాట్లాడారు.

మేళ్లచెర్వు/మద్దిరాల/నూతనకల్ : మేళ్లచెర్వు మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మద్దిరాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయురాళ్లను ఎమ్మెల్యే మందుల సామేల్ సన్మానించారు. నూతనకల్ మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈఓ రాములునాయక్ పాల్గొని నివాళులర్పించారు.

నేరేడుచర్ల/గరిడేపల్లి /హుజూర్‌నగర్ /మునగాల : బీసీ సంక్షేమ సంఘం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వేర్వేరుగా నివాళులర్పించారు. అదే విధంగా నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. అదే విధంగా ఎంఈఓ ఛత్రూనాయక్ మండల విద్యావనరుల కేంద్రంలో నివాళులర్పించారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు. మునగాల మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు.

కోదాడ రూరల్ : పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రాబాయికి నివాళులర్పించి, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

సూర్యాపేట అర్బన్/పెన్‌పహాడ్ / ఆత్మకూర్.ఎస్/సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య సన్మానించారు. అదే విధంగా స్పందన డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు నివాళులర్పించారు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఆత్మకూర్.ఎస్ జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈఓ ధారాసింగ్, హెచ్ఎం వి.శ్రవణ్‌కుమార్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సూర్యాపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి మున్సిపల్ మాజీచైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర దేవాలయం వెనుక వీధిలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి ఐద్వా ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

తిరుమలగిరి /తుంగతుర్తి /నాగారం : తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అనసూయ, అనంతారం మోడల్ స్కూల్, తిరుమలగిరి, జలాల్‌పురం జడ్పీహెచ్ఎస్‌లలో పూలే జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సావిత్రి బాయికి ఎమ్మెల్యే సామేలు, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు. నాగారం మండలంలోని పసునూరు మోడల్ స్కూల్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అదే విధంగా మండల వనరుల కేంద్రంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు.

మద్దిరాల : మండల కేంద్రంలో మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాళ్లను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ యాదయ్య

కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం